ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంఈవో

నేరేడుచర్ల, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. గురువారం నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను బోధిస్తారని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరై విద్యా సామర్థ్యాలు పెంచుకోవాలని సూచించారు. నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గత పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మధు, ఇంపాక్ట్ ట్రైనర్ శ్రీలత, కొత్త లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు నటరాజ్, వెంకట్, ఉపాధ్యాయులు వీరబాబు, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, నాగమణి, భానుమతి తదితరులున్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ఎస్పీ నరసింహ

ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి: ఎస్పీ

సూర్యాపేటటౌన్, జూన్ 12: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని అనుకున్నది సాధించాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. పట్టణంలో ప్రభుత్వ నెంబర్ 2 పాఠశాలను గురువారం సందర్శించి పాఠ్య పుస్తకాలు అందజేశారు. ఈ పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతిలో ప్రథమ స్థానం పొందే విద్యార్థికి రూ.10,116, ద్వితీయ రూ. 5116లు జిల్లా పోలీసుశాఖ తరపున బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, ప్రిన్సిపల్ ఎం.ఉదయశ్రీ, సీఐ రాజశేఖర్, ఎస్ఐ ఏడుకొండలు, సాయిరాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతారం మోడల్ స్కూల్‌లో...

తిరుమలగిరి జూన్ 12 : అనంతారం మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్‌లను గురువారం మండల విద్యాధికారి శాంతయ్య అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్, ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

నూతనకల్, జూన్ 12: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎంఈవో రాములు నాయక్ గురువారం ఏకరూప దుస్తులను అందించారు. ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పువ్వులతో విద్యార్థులకు స్వాగతం..

కోదాడ రూరల్, జూన్12: కోదాడ బాలుర ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్‌గా ఎంపిక అభినందనీయమని జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎంపీడీవో రాంచందర్‌రావు అన్నారు. గురువారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు పువ్వులు అందించి స్వాగతం పలికారు. మండల విద్యాధికారి ఎండీ సలీం షరీఫ్, ఇంచార్జి హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ కోదాడ విద్యార్థులకు పువ్వులతో స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

గరిడేపల్లిలో...

గరిడేపల్లి, జూన్ 12: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంఈవో ఛత్రునాయక్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఏపీఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి, జూన్ 12 : మండల కేంద్రంలో అన్ని పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం, బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు ఎంఈవో వెంకటాచారి తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

19 వరకు బడిబాట

మేళ్లచెర్వు, జూన్ 12: వేసవి సెలవుల అనంతరం గురువారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈనెల 19 వరకు నిర్వహించనున్న బడిబాటతో నూతన విద్యార్థులను చేర్చుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో వెంకట్‌రెడ్డి తెలిపారు.

పెండింగ్ కేసులు తగ్గించడమే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి భవ్య

హుజూర్‌నగర్, జూన్ 12: హుజూర్‌నగర్‌లోని న్యాయస్థానాల ప్రాంగణంలో ఈనెల 14న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు న్యాయవాదులు కృషి చేయాలని ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు. గురువారం న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వర్‌రావు, నాయ్యవాదులు కాల్వ శ్రీనివాసరావు, సంధ్య, లతీఫ్, ప్రశాంత్, నాగేందర్, నరసింహారావు, శ్రీనివాసరావు, నాగార్జున, వెంకటేశ్, అంజయ్య, రాఘవరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ సమస్యల పరిష్కారానికి కృషి

3వ వార్డులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న కమిషనర్ అశోక్ రెడ్డి

నేరేడుచర్ల, జూన్ 12: మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 3వ వార్డులో తడి-పొడి చెత్త, ఎరువు తయారీ విధానంపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం మురుగు కాల్వల్లో పూడిక తీయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, మెప్మాలు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ఇండ్లల్లో ఉండొద్దు...

సూర్యాపేటటౌన్, జూన్ 12 : శిథిలావస్థకు చేరిన ఇండ్లల్లో ప్రజలు ఉండొద్దని, వర్షాకాలం దృష్ట్యా సురక్షిత ప్రాంతాలకు వెళ్లి నివసించాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డు రాయిని గూడెంలో గురువారం ఆయన మాట్లాడారు. పలు ఇండ్లకు నోటీసులిచ్చారు. కార్యక్రమంలో ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, శానిటరి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యాదగిరి, టీఎంసీ శ్వేత, నరేశ్, శివప్రసాద్ ఉన్నారు.

టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

సూర్యాపేటటౌన్, జూన్ 12 : ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా అధ్యక్షులుగా గొడ్డలి నర్సయ్య, కార్యదర్శిగా సయ్యద్ హుస్సేన్‌లతో పాటు 13 మందితో నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఇటీవల హుజూర్‌నగర్‌లో జరిగిన జిల్లా ప్రథమ మహాసభల్లో ఈ ఎన్నిక చేశారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు చేస్తూ వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

నిక్షయ్ పోషకాహార కిట్లు పంపిణీ

కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి సుధాకర్‌నాయక్

మఠంపల్లి, జూన్ 12: జాతీయ క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి బాధితులకు గురువారం పోషకాహార కిట్లు అందజేసినట్లు మండల వైద్యాధికారి సుధాకర్‌నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 40 మందికి 6 నెలలకు సరిపోయే పోషకాహార కిట్లు అందించినట్లు చెప్పారు. ఎవరైనా దాతలు, స్వచ్ఛంద సంస్థలు సహాయాన్ని అందిస్తే వారికి నిక్షయ్ మిత్ర అనే గౌరవాన్ని, ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని పేర్కొన్నారు.

క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 12: రెండు వారాలకు మించి దగ్గు ఉంటే వెంటనే నిర్ధారణ రక్త పరీక్షలు చేయించుకోవాలని మండల వైద్యాధికారి వేణుగోపాల్‌నాయక్ సూచించారు. గురువారం వేపలసింగారం గ్రామంలో క్షయ నిర్ధారణ పరీక్ష శిబిరంలో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే రోగికి ఉచితంగా మందులు, పోషకాహార కిట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో పద్మ, పీహెచ్ఎన్ నూర్జహాన్‌బేగం, ఎల్‌టీ రమేశ్, ఇదిరాల రామకృష్ణ, శ్రీనివాస్, స్వరూప పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో భూసారం పెంపు

మద్దిరాల, జూన్ 12: సేంద్రియ ఎరువుల వాడకంతో భూసారం పెరుగుతుందని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త సతీశ్‌చౌహాన్, కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు కిరణ్, అక్షిత్ సాయి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. వరి, పెసర, వేరుశనగ, పత్తి, మిరప విత్తనాలకు విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. వీకే ఫీల్డ్ స్టాఫ్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారిణి అనిసా రూహి, ఏఈవో అనూష, రైతులు భాస్కర్‌రెడ్డి, జయప్రకాశ్, అవిలయ్య, రాములు తదితరులున్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త సతీశ్‌చౌహాన్

తాళ్ల సింగారంలో...

నూతనకల్, జూన్ 12: రైతులు నూతన వ్యవసాయ విధానంపై దృష్టి సారించాలని కేవీకే శాస్త్రవేత్త నరేశ్ అన్నారు. గురువారం తాళ్ల సింగారం రైతు వేదికలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రైతులకు సాగు విధానంలో అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. భూసార పరీక్షల ఆధారంగా రైతులు ఎరువులు వాడాలని సూచించారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యంపై రైతులు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీ బాబు, రైతులు తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న మోదీ

– సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్, జూన్ 12: ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న మోదీ ప్రభుత్వం దేశానికి ప్రమాదకరమని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. గురువారం హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ శిక్షణ తరగతుల్లో చివరి రోజు ఆయన పాల్గొని మాట్లాడారు. పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను దేశంలో బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అక్రమంగా కట్టబెడుతుందని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ జెండాను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేత కాక కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఈనెల 17న దేశ వ్యాప్తంగా పాలస్తీనాకు సంఘీభావ కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగార్జునరెడ్డి, నెమ్మది వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, పాండు, సైదులు, వెంకట్‌రెడ్డి, బ్రహ్మం, ప్రకాశ్ పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శిగా బెజవాడ

సూర్యాపేటటౌన్, జూన్ 12: సూర్యాపేట జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శిగా సూర్యపేట జిల్లా చిలుకూరు మండలం బేతవోలుకు చెందిన బెజవాడ వెంకటేశ్వర్లు మూడోసారి ఎన్నికయ్యారు. బెజవాడ వెంకటేశ్వర్లు గురువారం మాట్లాడుతూ.. జిల్లాలో బలమైన ఉద్యమాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేస్తానన్నారు. సమస్యల పరిష్కారంలో ముందుంటానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన సీపీఐ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పల్లా వెంకట్ రెడ్డి, బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఇచ్చిన హమీలు నెరవేర్చాలి

పాలకవీడు, జూన్12: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హమీలను నెరవేర్చాలని సీపీఐ జిల్లా నాయకుడు ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ముళ్ల జానయ్య పాల్గొన్నారు.

మండల ఉత్తమ పాఠశాలగా వెంపటి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, డీఈవో అశోక్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ప్రధానోపాధ్యాయురాలు

తుంగతుర్తి, జూన్ 12: పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు, నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి ఫలితాలు సాధించేలా కృషి చేసి ప్రథమ స్థానంలో నిలిపినందుకు వెంపటి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మండల ఉత్తమ పాఠశాలగా ఎంపికైయింది. గురువారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, డీఈవో అశోక్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామనర్సమ్మ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లింగయ్య, ఎల్లయ్య, రవీందర్, మాధవి, నవీన, భవాని, అనిల్‌కుమార్, విక్రమ్, ఆంజనేయులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంతో ఆదాయం

హుజూర్‌నగర్ , జూన్ 12: హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో పట్టుబడిన 47 వాహనాలకు గురువారం వేలం నిర్వహించారు. రూ.9.78 లక్షల ఆదాయం చలానా రూపంలో వచ్చినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ తెలిపారు.

పల్లె దవాఖాన ఏర్పాటు చేయాలని వినతి

పెన్‌పహాడ్, జూన్ 12: పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్ హరిప్రసాద్ డిప్యూటేషన్‌పై వెళ్లడంతో అప్పటి నుంచి గ్రామస్తులకు వైద్య సేవలు నిలిచిపోయాయని అనంతారం గ్రామస్తులు వాపోయారు. స్థానికులు, యువత కలిసి డిప్యూటీ డీఎంహెచ్‌వో, డీఐఏవో కోటిరత్నంకు గురువారం వినతిపత్రం అందజేశారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ కోసం వచ్చిన డిప్యూటీ డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేశారు. ఎంఎల్‌హెచ్‌పీ లేని కారణంగా ప్రజలు రోగాల బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లె దవాఖానకు వచ్చే నిధులపై పూర్తి విచారణ చేపట్టాలని కోరారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

పట్టణంలో అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారులు

సూర్యాపేటటౌన్, జూన్ 12: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు అన్నారు. అంతర్జాతీయ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బాల రక్షభవన్, మహిళా శిశు సంక్షేమశాఖ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ (ఎయిడ్) సంస్థ, శ్రమ విభాగం, బాల కార్మికుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలోని ప్రధాన వ్యాపార ప్రాంతాల్లో వ్యాపారులకు బాల కార్మికుల నిషేధంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ, జిల్లా శిశు సంక్షేమ అధికారి బి.రవికుమార్, సీడబ్ల్యూసీ చైర్మన్ రమణారావు, సోమన్న, బి.వెంకటేశ్, ఎయిడ్ ప్రతినిధులు, ఎన్‌జీవోల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బొత్తలపాలెంలో బడిబాట

పాలకవీడు, జూన్12: మండలంలోని బొత్తలపాలెంలో అంగన్‌వాడీ కేంద్రం 1, 2, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో గురువారం బడిబాట నిర్వహించారు. మూడు నుంచి ఐదేళ్ల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబు, ఉపాధ్యాయులు శేఖర్, పూలాసింగ్, ఝాన్సీ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు జానకమ్మ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యువజన నాయకుడి హఠాన్మరణం

శివకుమార్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేటటౌన్, జూన్ 12: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 27వ వార్డు తాళ్ల గడ్డకు చెందిన మాజీ కౌన్సిలర్ కెక్కిరేణి సత్యనారాయణ పెద్ద కుమారుడు, బీఆర్ఎస్ యువజన నాయకుడు కెక్కిరేణి శివకుమార్‌గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మార్కెట్ చైర్మన్ వేణారెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, మార్కెట్ మాజీ చైర్మన్ ఆనంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ గురువారం సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్ట కిశోర్, బాలసైదులు, ఆకుల లవకుశ, భిక్షం, నెమ్మాది భిక్షం, శ్రీనివాస్, అనిల్‌రెడ్డి ఉన్నారు.

ఉపాధి పనులు నాణ్యతతో చేయించాలి

మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ ప్రసాద్

గరిడేపల్లి, జూన్ 12 : ఉపాధి హామీ పనుల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నాణ్యతతో పనులు చేయించాలని మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ ప్రసాద్ సూచించారు. గురువారం మండల పరిషత్‌లో ఉపాధిహామీ పనుల నాణ్యతపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... టెక్నికల్ అసిస్టెంట్లకు, గ్రామస్థాయిలో ఉండే ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన కల్పించారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీడీవో సరోజ, ఎంపీవో మహ్మద్ ఇబ్రహీం, ఏపీవో సురేశ్, ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం

మఠంపల్లి, జూన్ 12: మండలంలోని పాతదొనబండతండా గ్రామ పంచాయితీలో సీతారామాంజనేయస్వామి ముత్యాలమ్మ బొడ్రాయి మూడో వార్షికత్సోవం అత్యంత వైభవంగా నిర్వహించారు. బొడ్రాయికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పలు తండాల బంధుమిత్రులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ దిన పత్రికకు 14వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వెన్నెల హాస్పిటల్
సంధ్య హాస్పిటల్ ఎదురుగా, యం.జి.రోడ్, సూర్యాపేట
సెల్: 7386084820, 7661040108
మలేరియా, టైఫాయిడ్, రక్తకణాలు, చాతి నొప్పి, చాతిలో నీరు చేరడం, ఆస్తమా, ఆయాసం, పిల్లి కూతలు, బాలిలో గాలి చేరడం, బిపి, షుగర్ మొదలగు అన్నిరకముల కేసులు చూడబడును.
24 గం॥ వైద్య సౌకర్యం కలదు
అత్యాధునిక ఈసిరితిత్తుల సంబంధిత వైద్యుల సేవల కోసం వెంటనే మా అనుభవంగల డాక్టర్లను సంప్రదించండి
డా॥నరేష్ మామిడి MBBS, MD
జనరల్ & చాతి వ్యాధి నిపుణులు
అసిస్టెంట్ ప్రొఫెసర్, కాకతీయ మెడికల్ కాలేజ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

ప్రతి దరఖాస్తు పరిష్కరించే దిశగా పని చేస్తాం

చివ్వెంల,జూన్ 12: రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న ప్రతి దరఖాస్తును పరిష్కరించే దిశగా పని చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. చివ్వెంల రెవెన్యూ పరిధిలో 325 దరఖాస్తులు, బీబీగూడెం నుంచి 116 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. తహసీల్దార్ ప్రకాశ్‌రావు, డీటీ జ్యోతి, ఆర్ఐలు శ్రావణి, శ్రీను, సిబ్బంది వసుమతి, సంపత్ పాల్గొన్నారు.

దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి..

అనంతగిరి, జూన్ 12: రైతుల నుంచి స్వీకరించిన రెవెన్యూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీవో సూర్యనారాయణ అధికారులకు సూచించారు. గురువారం ఖానాపురంలో రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. రైతులిచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కారానికి వివరంగా సమాధానాలిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ హిమబిందు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందించడమే ధ్యేయం..

పెన్‌పహాడ్, జూన్ 12 : మండల పరిధిలోని దూపాడ్‌లో గురువారం తహసీల్దార్ లాలునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆర్డీవో వేణు మాధవ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందజేసేందుకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరంలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేయడంపై తనిఖీలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాలునాయక్, ఆర్ఐ రంజిత్‌రెడ్డి, ఏఆర్ఐ అజీజబేగం, సీనియర్ అసిస్టెంట్ రాధ తదితరులున్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి..

తిరుమలగిరి జూన్ 12: భూ భారతి రెవెన్యూ సదస్సులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హరిప్రసాద్ అన్నారు. గురువారం తొండ గ్రామంలో ఆయన మాట్లాడారు. భూ సమస్యలున్న రైతులు దరఖాస్తులు చేసుకుంటే క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పర్కిరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చివ్వెంలలో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

ఊరచెరువును కాపాడాలని వినతి..

నేరేడుచర్ల, జూన్ 12 : పెంచికల్‌దిన్నలోని ఊర చెరువును ఆక్రమణదారుల నుంచి కాపాడాలని కోరుతూ రెవెన్యూ సదస్సుకు హాజరైన తహసీల్దార్ సైదులుకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. చెరువు సంఘం సభ్యులు ఇంజమూరి వెంకటయ్య, సిరికొండ నాగయ్య, లచ్చయ్య, వెంకటకృష్ణ, సత్యం, సురేశ్, రవి, వేణు తదితరులున్నారు.

నాగారంలో రెవెన్యూ సదస్సు...

నాగారం, జూన్ 12 : నాగారం గ్రామంలో తహసీల్దార్ హరి కిశోర్ గురువారం మాట్లాడారు. వివిధ భూ సంబంధిత సమస్యలపై 151 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఎలక్ట్రికల్ సైకిల్ అందజేత

హుజూర్‌నగర్, జూన్ 12: మఠంపల్లి మండలం చౌటపల్లికి చెందిన నరసింహకు రోటరీ గ్లోబల్ చాంపియన్స్